క్లుప్తంగా

29న మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

నూజివీడు: నూజివీడు మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని ఈ నెల 29న ఎంపీపీ ఆరేపల్లి శిరీష అధ్యక్షతన నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ వీఏ విజయ్‌కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిషత్ కార్యాలయ ఆవరణలోని సమావేశ మందిరంలో ఉదయం 11 గంటలకు జరిగే ఈ సమావేశానికి జెడ్పీటీసీ, ఎంపీటీసీ సభ్యులతో పాటు సర్పంచ్‌లు, అధికారులు హాజరుకావాలని ఎంపీడీఓ కోరారు.

భక్తిశ్రద్ధలతో దత్తాత్రేయ వ్రతం

గంపలగూడెం: మార్గశిర మాసం పౌర్ణమి సందర్భంగా గంపలగూడెం షిరిడీ సాయిబాబా ధ్యాన నిలయంలో మంగళవారం సామూహిక దత్తాత్రేయ వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. దేవతామూర్తుల విగ్రహాలకు నూతన వస్త్రాలు, వివిధ రకాల పూల దండలతో ప్రత్యేక అలంకరణ చేసి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం దత్తాత్రేయ విగ్రహం ఎదుట నిర్వహించిన సామూహిక వ్రతంలో మహిళలు విశేషంగా పాల్గొన్నారు. గంపలగూడెం మండలం మేడూరు వీరాంజనేయస్వామి ఆలయంలో హరేరామ నామ సప్తాహ వేడుకల్లో భాగంగా దత్త జయంతిని ఘనంగా నిర్వహించారు. కమిటీ చైర్మన్ ముత్యాల రామకృష్ణ, మేనేజర్ జన్ను వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు.

వేంకటాచలస్వామికి విశేష సేవలు

తిరువూరు: మార్గశిర పౌర్ణమి సందర్భంగా తిరువూరు వేంకటాచలస్వామి దేవస్థానంలో మంగళవారం విశేష సేవా కార్యక్రమాలు జరిగాయి. పలు రకాల పళ్లతో వేంకటాచల స్వామిని అలంకరించి అష్టోత్తర శతనామాలతో పూజాదికాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు దేవయాజనం వేణుగోపాలాచార్యులు ఆధ్వర్యంలో గరుడ వాహన సేవ నిర్వహించారు.

ఏపీ జెన్‌కో ఎండీని కలిసిన కాంట్రాక్ట్ వర్కర్స్ నేతలు

ఇబ్రహీంపట్నం: ఏపీ వైఎస్సార్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఏపీ జెన్‌కో ఎండీ కెవిఎస్ చక్రధర్‌బాబును విజయవాడలోని ఆయన కార్యాలయంలో మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. యూనియన్ అధ్యక్షుడు ఎస్కే జానీషరీఫ్ ఎన్టీటీపీఎస్ కార్మికుల సమస్యలు ఎండీ దృష్టికి తీసుకెళ్లి, పరిష్కారానికి కృషిచేయాలని కోరారు. యూనియన్ కార్యదర్శి చిన్న బుజ్జియ్య, కోశాధికారి దుర్గామల్లికార్జునరావు పాల్గొన్నారు.

కాట్రేనిపాడులో బాక్సింగ్ డే

ముసునూరు: క్రిస్మస్‌కు అందిన బహుమతులను తెరచి చూసుకునే పండగే బాక్సింగ్ డే అని మండల పాస్టర్స్ ఫెలోషిప్ ప్రధాన కార్యదర్శి కంబాల రాంబాబు తెలిపారు. కాట్రేనిపాడు సీఎస్‌ఐ హోలీ నూతన చర్చి వద్ద ఫెలోషిప్ అధ్యక్షుడు ఏసుదాసు అధ్యక్షతన ప్రపంచ బాక్సింగ్ డేను మంగళవారం నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు ప్రభుకిషోర్, సలహాదారు సంసోను పాల్గొన్నారు.

చిరస్మరణీయుడు ఏవీ సుబ్బారావు

ముసునూరు: శ్రీ కృష్ణుడు, శ్రీరాముడు వంటి పాత్రల్లో పరకాయ ప్రవేశం చేసి, తన పద్య గానంతో పౌరాణిక నాటక రంగాన్ని ప్రకాశింపజేసిన ఏవీ సుబ్బారావు చిరస్మరణీయుడని మండల పౌరాణిక నాటక కళాకారుల సమాఖ్య అధ్యక్ష, కార్యదర్శులు కూసం మార్కండేయులు, బొల్లిన నాగరాజు అన్నారు. చెక్కపల్లి సెంటర్‌లో సమాఖ్య ఆధ్వర్యాన ప్రముఖ పౌరాణిక రంగస్థల దిగ్గజం ఏవీ సుబ్బారావు వర్ధంతిని నిర్వహించారు.

ఈకేవైసీ చేయించుకోవాలి

ఇబ్రహీంపట్నం:గ్యాస్ వినియోగదారులకు ఈ నెల 31వ తేదీలోపు ఈకేవైసీ చేయించుకోవాలని, లేని పక్షంలో సబ్సిడీ వర్తించదని డీలర్లు చెప్పడంతో ఇబ్రహీంపట్నం షణ్ముఖ గ్యాస్ డీలర్ కార్యాలయం వద్ద వినియోగదారులు మంగళవారం బారులు తీరారు. మండల వ్యాప్తంగా ఒకే చోట ఈకేవైసీ నమోదు కేంద్రం ఉండడంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు.

సాహసానికి ప్రతీక ఉద్ధంసింగ్

తిరువూరు: బ్రిటిష్ పాలకులకు ఎదురొడ్డి పోరాడిన ఉద్ధంసింగ్ ధైర్యసాహసాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని తిరువూరు ఆంగ్ల భాషోపాధ్యాయ సంఘ కన్వీనర్ రాంప్రదీప్ అన్నారు. మంగళవారం తిరువూరు భాష్యం ఉన్నత పాఠశాలలో, గానుగపాడు ఎడ్పీ ఉన్నత పాఠశాలలో ఉద్ధంసింగ్ జయంతిని నిర్వహించారు.

కాలినడకన స్వామి సన్నిధికి

గంపలగూడెం: మేడూరు శ్రీ వీరాంజనేయ స్వామి సన్నిధికి గంపలగూడెం నుంచి భక్తులు కాలినడకన వెళ్లారు. మార్గశిర పౌర్ణమి సందర్భంగా వందమందికి పైగా భక్తులు జెండాలను చేతబూని జై హనుమాన్ జై శ్రీరామ్ అని నినాదాలు చేస్తూ మంగళవారం వెళ్లారు.

దుస్తుల పంపిణీ

చాట్రాయి: మండలంలోని చిన్నంపేటలో యువ భారత్ శక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం వృద్ధులు, వితంతువులకు క్రిస్మస్, నూతన సంవత్సరం సందర్భంగా దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు రామకృష్ణ, మండల వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి ఆనందం తదితరులు పాల్గొన్నారు.

ఆణిముత్యాలను వెలికితీసేందుకే 'ఆడుదాం ఆంధ్రా'



నూజివీడు మండలం మీర్జాపురంలో పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ప్రతాప్ అప్పారావు



విస్సన్నపేటలో వాలీబాల్ పోటీల్లో సర్వీస్ చేస్తున్న ఎమ్మెల్యే రక్షణనిధి



రెడ్డిగూడెం మండలంలో 'ఆడుదాం ఆంధ్రా'ను ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ సభ్యుడు పాలంకి



చాట్రాయి మండలం మర్లపాలెంలో 'ఆడుదాం ఆంధ్రా'ను ప్రారంభిస్తున్న దేశిరెడ్డి



ఆగిరిపల్లిలో క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ సభ్యుడు వీరబాబు



ముసునూరులో క్రీడా ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎంఈఓ, నేతలు



ఎ.కొండూరు మండలం కంభంపాడులో పోటీలను ప్రారంభిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ



తిరువూరులో ఆటల పోటీలను ప్రారంభించిన ఆర్డీఓ మాధవి

ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు

నూజివీడు: గ్రామీణ ప్రాంతాల్లోని ఆణిముత్యాలను వెలికితీసేందుకు రాష్ట్ర ప్రభుత్వం 'ఆడుదాం ఆంధ్రా' క్రీడా సంబరానికి శ్రీకారం చుట్టిందని ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు అన్నారు. మండలంలోని మీర్జాపురం హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన 'ఆడుదాం ఆంధ్రా' ఆటల పోటీలను మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వచ్చే ఏడాది ఫిబ్రవరి 10వ తేదీ వరకు నిర్వహించనున్న క్రీడా సంబరంలో క్రీడాకారులు పాల్గొనాలన్నారు. విజేతలకు నియోజకవర్గ స్థాయిలో రూ.35 వేలు, జిల్లా స్థాయిలో రూ.60 వేలు, రాష్ట్రస్థాయిలో రూ.5 లక్షలు ప్రథమ బహుమతి ఇవ్వనున్నట్లు చెప్పారు. క్రీడాకారులకు అవసరమైన అన్ని క్రీడా పరికరాలను ప్రభుత్వమే అందిస్తోందన్నారు. గ్రామ, వార్డు సచివాలయ స్థాయి నుంచి పోటీలు నిర్వహిస్తారన్నారు. మహిళలు, పురుషులకు వేర్వేరుగా పోటీలు నిర్వహిస్తున్నందున మహిళలు కూడా పాల్గొనాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ గుడిమళ్ల కృష్ణంరాజు, ఎంపీపీ ఆరేపల్లి శిరీష, మండల ప్రత్యేకాధికారి రామ్మోహన్‌రావు, ఎంపీడీఓ విజయ్‌కుమార్, వైఎస్సార్ సీపీ నాయకులు రాంబాబు, ప్రభాకర్, రాఘవ, రవీంద్ర, లెనిన్, ప్రతాప్, పీడీలు రవీంద్ర, స్వప్న పాల్గొన్నారు.

క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకే పోటీలు

విస్సన్నపేట: యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకే ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధి అన్నారు. స్థానిక జెడ్పీ హైస్కూల్లో గ్రామ సచివాలయ స్థాయి ఆడుదాం ఆంధ్రా క్రీడల పోటీలను ఎమ్మెల్యే రిబ్బన్‌కట్ చేసి మంగళవారం ప్రారంభించారు. ఈ పోటీల్లో విజేతలకు నగదు పారితోషికం అందజేయనున్నట్లు పేర్కొన్నారు.గ్రామ స్థాయిలో క్రీడాకారులను ప్రోత్సహించి వారిలో ఉన్న ప్రతిభను గుర్తించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా ఆడుదాం ఆంధ్రా క్రీడల పోటీలు ప్రారంభించారన్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి వి.పెద్దిరెడ్డి, ఎంపీడీఓ వెంకటరమణ, ఎంఈఓ సుధాకర్, ఎంపీపీ పిల్లి మెర్సీవనజాక్షి, జెడ్పీటీసీ సభ్యుడు భీమిరెడ్డి లోకేశ్వరరెడ్డి, సర్పంచ్ నాగమల్లేశ్వరి, వైస్ ఎంపీపీ రెడ్డి శ్రీనివాసరావు, కేడీసీసీబీ డైరెక్టర్ భూక్యా రాణి, వైఎస్సార్ సీపీ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ శివబాజీ పాల్గొన్నారు.

484 టీముల రిజిస్ట్రేషన్

గంపలగూడెం: క్రీడాకారులను ప్రోత్సాహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఆడుదాం ఆంధ్ర పోటీల్లో పాల్గొనేందుకు మండలంలోని 21 సచివాలయం పరిధిలో ఆయా క్రీడలకు 322 పురుష, 162 మహిళా టీములు నమోదు చేసుకున్నట్లు ఎంఈఓ పీవీడీఎల్ నరసింహారావు తెలిపారు.

గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహిద్దాం

చాట్రాయి: గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 'ఆడుదాం ఆంధ్రా' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని ఏపీ కో–ఆపరేటివ్ యూనియన్ రాష్ట్ర చైర్మన్ దేశిరెడ్డి రాఘవరెడ్డి తెలిపారు. మంగళవారం మండలంలోని మర్లపాలెం, చిత్తపూరు, చనుబండ, చిన్నంపేట గ్రామ సచివాలయాల్లో పరిధిలో ఆయన 'ఆడుదాం ఆంధ్రా' కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. వైఎస్సార్ సీపీ నాయకులు చెలికాని బాబ్జీ, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు సుబ్బారెడ్డి, జగన్‌మోహనరావు, సర్పంచ్‌లు శోభన్‌బాబు, ప్రశాంతి, ధనలక్ష్మి, జ్యోతి, రమేష్ పాల్గొన్నారు.

రెడ్డిగూడెంలో..

రెడ్డిగూడెం: మండలంలోని కొత్తనాగులూరు, రెడ్డిగూడెం హైస్కూళ్లలో ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని జెడ్పీటీసీ సభ్యులు పాలంకి విజయభాస్కరరెడ్డి ప్రారంభించారు. రెడ్డిగూడెం, నాగులూరు సర్పంచ్‌లు మల్లాది రాణీ, ముదగాణ నాగబాబు, మండల పార్టీ అధ్యక్షుడు బొలగాని తిరుపతిరావు, మండల సచివాలయాల కన్వీనర్ భరత్‌కుమార్ రెడ్డి, వైస్ ఎంపీపీ చాట్ల రాబర్టు, ఎంపీటీసీ సభ్యులు వర ప్రసాద్‌రెడ్డి, రైతు సలహా మండలి అధ్యక్షుడు వెంకటేశ్వరరెడ్డి, సొసైటీ అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

కె.తాడేపల్లి గ్రామంలో..

కె.తాడేపల్లి(విజయవాడరూరల్): కొత్తూరు తాడేపల్లి గ్రామంలోని జెడ్పీ హైస్కూల్లో ఆడుదాం ఆంధ్రా క్రీడలు మంగళవారం ఆనందోత్సాహాల మధ్య ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను గ్రామ సర్పంచ్ ఉయ్యూరు గోపాలరావు ఎంపీటీసీ సభ్యులు అజ్మీర బసవమ్మ, సీహెచ్ వెంకటదుర్గతో కలిసి ప్రారంభించారు. ఈఓఆర్డీ బీఎల్‌వీ శేషగిరిరావు, గ్రామ కార్యదర్శి పి.మురళీమోహనరావు, పీఈటీ ఫణికుమార్ పాల్గొన్నారు.

ఆగిరిపల్లిలో..

ఆగిరిపల్లి: గ్రామీణ క్రీడాకారుల్లోని ప్రతిభను గుర్తించేందుకే 'ఆడుదాం ఆంధ్రా' ఆటల పోటీల ముఖ్య ఉద్దేశమని జెడ్పీటీసీ సభ్యుడు వీరబాబు తెలిపారు. ఆయన ఆగిరిపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో 'ఆడుదాం ఆంధ్రా' ఆటల పోటీలను ప్రారంభించారు. స్పెషల్ ఆఫీసర్ సత్యనారాయణ రాజు, తహసీల్దార్ ఉదయభాస్కర్, ఎంపీడీఓ శంకరరావు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు పల్లగాని నరసింహారావు, జిల్లా కార్యదర్శి మచ్చా హరిబాబు, నాయకులు ఇస్సాకు, నాగుల్ మీరా, రవి శంకర్, సర్పంచ్ లక్ష్మి పాల్గొన్నారు.

ముసునూరులో..

ముసునూరు: క్రీడా స్ఫూర్తితో పోటీల్లో పాల్గొని మండలానికి జిల్లా స్థాయిలో గుర్తింపు తీసుకురావాలని ఎంపీపీ కొండా దుర్గాభవాని, జెడ్పీటీసీ సభ్యుడు డాక్టర్ వరికూటి ప్రతాప్ పిలుపునిచ్చారు. ఎంపీడీఓ జి.రాణి ఆధ్వర్యంలో మండలంలోని ముసునూరు, చెక్కపల్లి, రమణక్కపేట, గుళ్ళపూడి, వేల్పుచర్ల హైస్కూళ్లలోని ఐదు క్రీడా ప్రాంగణాల్లో 16 గ్రామాల పరిధిలో 'ఆడుదాం ఆంధ్రా' క్రీడా పోటీలు మంగళవారం అట్టహాసంగా ప్రారంభించారు. ముసునూరులో ఎంఈఓ బీవీ సుబ్బారావు అధ్యక్షతన సభ నిర్వహించి, జాతీయ గీతాలాపన, క్రీడా ప్రతిజ్ఞతో క్రీడలను ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో వైస్ ఎంపీపీలు రాజా నాయన, గంగాధర్, స్టేట్ హిస్టరీ అకాడమీ డైరెక్టర్ పి.స్వరూపరాణి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు ఎం.నాగవల్లేశ్వరరావు, సర్పంచ్‌లు విజయలక్ష్మి, ఎన్. సత్యనారాయణ, పి.సత్యనారాయణ, పేరం కృష్ణ పాల్గొన్నారు.

ఎ.కొండూరులో..

ఎ.కొండూరు: మండలంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని ఎంపీపీ కాలసాని నాగలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యుడు భూక్య గనియా ప్రారంభించారు. సర్పంచ్ పుల్లమ్మ, ఎంపీటీసీ సభ్యుడు పుల్లారావు, మండల యూత్ అధ్యక్షుడు కె. చెన్నారావు, వైఎస్సార్ సీపీ నాయకులు సతీష్, రాజశేఖర్, సర్పంచుల సంఘం అధ్యక్షుడు సురేష్ పాల్గొన్నారు.

క్రీడల్లో ఆసక్తి పెంపొందించుకోవాలి

తిరువూరు: విద్యార్థులు క్రీడారంగంలో ఆసక్తిని పెంపొందించుకోవాలని తిరువూరు ఆర్డీఓ మాధవి సూచించారు. తిరువూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆడుదాం ఆంధ్రా పోటీలను మంగళవారం ఆమె ప్రారంభించారు. నగర పంచాయతీ చైర్‌పర్సన్ గత్తం కస్తూరిబాయి, వైస్ చైర్‌పర్సన్లు విజయలక్ష్మి, వెంకటేశ్వరి, కమిషనర్ బాలకృష్ణ, ఏఎంసీ చైర్మన్ శీలం నాగనర్సిరెడ్డి, ఎంపీపీ భారతి, జెడ్పీటీసీ సభ్యుడు యరమల రామచంద్రారెడ్డి పాల్గొన్నారు. తిరువూరు మండలంలోని మల్లేలలో సర్పంచ్ మరియమ్మ, రోలుపడిలో సర్పంచ్ కాంతమ్మ ఈ పోటీలను ప్రారంభించారు. మల్లేల, ముష్టికుంట్ల పీఏసీఎస్ చైర్‌పర్సన్లు రవికుమార్, రవికుమార్ పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నంలో..

ఇబ్రహీంపట్నం: ఆడుదాం ఆంధ్రా క్రీడల పోటీలను డీఆర్డీ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసరావు, ఎంపీపీ పాలడుగు జోత్స్న మంగళవారం ప్రారంభించారు. మున్సిపల్ చైర్మన్ సీహెచ్ వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ రామకృష్ణనాయక్, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు మిక్కిలి శరభయ్య, వార్డు కౌన్సిలర్లు శ్రీనివాస్, లక్ష్మి, వెంకయ్యనాయుడు, నాగరాజకుమారి, అంకమోహనరావు పాల్గొన్నారు.

క్రీడా స్ఫూర్తి ఉండాలి

మైలవరం: ప్రతి ఒక్కరూ క్రీడా స్ఫూర్తి కలిగి ఉండాలని ఏఎంసీ చైర్మన్ అప్పిడి సత్యనారాయణ రెడ్డి తెలిపారు. మైలవరం డాక్టర్ లకిరెడ్డి హనిమిరెడ్డి జెడ్పీ హైస్కూల్లో మంగళవారం ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలను ప్రారంభించారు.

గంపలగూడెంలో..

గంపలగూడెం: మండలంలోని పెనుగొలను జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఆడాదాం ఆంధ్రా ఆటల పోటీలను ఎంపీపీ గోగులమూడి శ్రీలక్ష్మి ప్రారంభించారు. మండల ప్రత్యేక అధికారి నాగరాజు, ఎంఈఓ పీవీడీఎల్ నరసింహారావు పాల్గొన్నారు. మండలంని తునికిపాడులో ఆటల పోటీలను వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షులు చావా వెంకటేశ్వరరావు, పట్టణ అధ్యక్షులు కొత్తగుండ్ల నరసింహారావు ప్రారంభించారు. వైఎస్సార్ జిల్లా కమిటీ సభ్యులు నరసారెడ్డి, చెన్నకేశవరెడ్డి, ఆలపాటి ఉమా పాల్గొన్నారు.

జి.కొండూరులో..

జి.కొండూరు: స్థానిక శాగం శివరామిరెడ్డి జిల్లా పరిషత్ హైస్కూల్లో 'ఆడుదాం ఆంధ్రా' పోటీలను ఎంపీపీ లక్ష్మీతిరుపతమ్మ, జెడ్పీటీసీ సభ్యుడు మందా జక్రధరరావుతో కలిసి ఆమె మంగళవారం ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ మండల అరుణ, కో ఆప్షన్ సభ్యుడు హుస్సేన్, ఎంపీడీఓ అనురాధ తదితరులు పాల్గొన్నారు.



జి.కొండూరులో పోటీలను ప్రారంభిస్తున్న ఎంపీపీ లక్ష్మీతిరుపతమ్మ, జెడ్పీటీసీ సభ్యుడు జక్రధరరావు



మైలవరంలో పోటీలను ప్రారంభించిన ప్రజాప్రతినిధులు, అధికారులు



ఇబ్రహీంపట్నంలో పోటీలను ప్రారంభిస్తున్న ఎంపీపీ జోత్స్న, డీఆర్డీఏ పీడీ శ్రీనివాసరావు



గంపలగూడెం మండలం పెనుగొలనులో పోటీలను ప్రారంభిస్తున్న ఎంపీపీ శ్రీలక్ష్మి

జనం మెచ్చిన ముఖ్యమంత్రి జగన్

ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు

నూజివీడు: ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను ఏడాదిలోనే నెరవేర్చి జనం మెచ్చిన ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందరి మన్ననలు పొందారని ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు అన్నారు. స్థానిక 16వ వార్డులో ఎమ్మెల్యే ప్రతాప్ మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో సంక్షేమ పాలనను అందిస్తూ తండ్రికి తగ్గ తనయుడిగా పేరు తెచ్చుకున్నారన్నారు. పార్టీలకతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలను అమలు చేశారన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్‌లు పగడాల సత్యనారాయణ, కొమ్ము వెంకటేశ్వరరావు, వైఎస్సార్ సీపీ పట్టణాధ్యక్షుడు శీలం రాము, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ రషీద్, డీఈ లక్ష్మీనారాయణ, వైఎస్సార్ సీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటగిరి సందీప్, క్రిస్టియన్ మైనారిటీ విభాగం ఏలూరు జిల్లా అధ్యక్షుడు పిల్లా చరణ్, నాయకులు పల్లే రవీంద్రరెడ్డి, కాలి సురేష్‌బాబు, కాలి సుగుణరావు పాల్గొన్నారు.



సంక్షేమ పథకాల బ్రోచర్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు

ముమ్మరంగా ధాన్యం కొనుగోలు

రెడ్డిగూడెం: మండలంలో ముమ్మరంగా ధాన్యం కొనుగోళ్లు సాగుతున్నట్లు రెడ్డిగూడెం జెడ్పీటీసీ సభ్యుడు పాలంకి విజయభాస్కరరెడ్డి పేర్కొన్నారు. కొత్తరెడ్డిగూడెంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జెడ్పీటీసీ సభ్యుడు మంగళవారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ రంగు మారిన, తేమ శాతం అధికంగా ఉన్నా కూడా అభ్యంతరం లేకుండా కొనుగోలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. పంటం నష్టం పరిహారం కూడా రైతులకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించిన విధంగానే త్వరలోనే రైతులకు జమ చేయ నున్నట్లు తెలిపారు. వైఎస్సార్ సీపీ మండల అధ్య క్షుడు తిరుపతిరావు, మండల సచివాలయాల కన్వీనర్ భరత్ కుమార్‌రెడ్డి, వైస్ ఎంపీపీ రాబర్టు పాల్గొన్నారు.

పేదల పక్షపాతి మోహనరంగా



వంగవీటి రంగా చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు



విస్సన్నపేటలో రంగా విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే రక్షణనిధి



కొండపల్లిలో రంగా చిత్రపటానికి నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు శరభయ్య తదితరులు

ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు

నూజివీడు: రాష్ట్ర కాపు నేత, మాజీ ఎమ్మెల్యే, దివంగత వంగవీటి మోహనరంగా పేదల పక్షపాతి అని ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు అన్నారు. వంగవీటి మోహన రంగా వర్ధంతిని రాధా రంగా మిత్ర మండలి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఎమ్మెల్యే ప్రతాప్ రంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల అభ్యున్నతికి రంగా చేసిన సేవలు వెలకట్టలేనివన్నారు. రంగా ఆశయాలకు అనుగుణంగా ఆయన అభిమానులు ముందుకు సాగాలన్నారు. రాధా రంగా మిత్రమండలి నాయకులు మలిశెట్టి బాబీ, రావి నాగేశ్వరరావు, మెట్లపల్లి భాస్కర్, కొండూరు భాస్కర వెంకట రంగారావు, వైఎస్సార్ సీపీ పట్టణాధ్యక్షుడు శీలం రాము పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నంలో..

ఇబ్రహీంపట్నం:వంగవీటి మోహనరంగా వర్ధంతి కార్యక్రమం కొండపల్లి, ఇబ్రహీంపట్నం వైఎస్సార్ సీపీ కార్యాలయాల్లో మంగళవారం నిర్వహించారు. ఇబ్రహీంపట్నం, కొండపల్లిలో పట్టణ అధ్యక్షుడు మిక్కిలి శరభయ్య, ఇబ్రహీంపట్నంలో మున్సిపాల్టీ సచివాలయాల కన్వీనర్ లంకే అంకమోహనరావు ఆధ్వర్యంలో వీఎం రంగా చిత్రపటాలకు నివాళులర్పించారు. పీఏసీఎస్ అధ్యక్షుడు మునగాల సాంబశివారెడ్డి, కౌన్సిలర్లు శ్రీనివాస్, వెంకయ్యనాయుడు, లక్ష్మి, గోవిందరాజు, ఎంఏ.బేగ్, గురవయ్య పాల్గొన్నారు.

తిరువూరులో..

తిరువూరు: వంగవీటి మోహనరంగా వర్ధంతి కార్యక్రమాన్ని తిరువూరులో మంగళవారం నిర్వహించారు. పేదల అభ్యున్నతికి రంగా చేసిన కృషిని రాధారంగా మిత్రమండలి నాయకులు వివరించారు. రేగుచెట్టు సెంటర్లోని రంగా విగ్రహానికి పలువురు కాపుసంఘ నాయకులు, వివిధ పార్టీల నాయకులు నివాళులర్పించారు.

ముసునూరులో..

ముసునూరు: పేదల ఆశా జ్యోతి వంగవీటి మోహన రంగా అని ఎంపీపీ కొండా దుర్గాభవాని, జెడ్పీటీసీ సభ్యుడు డాక్టర్ వరికూటి ప్రతాప్ అన్నారు. మండలంలోని రమణక్కపేటలో మంగళవారం రాధా రంగా అభిమానుల ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే వంగవీటి మోహన రంగా వర్ధంతి నిర్వహించారు. ఉప సర్పంచ్ సత్యనారాయణ, సొసైటీ అధ్యక్షుడు లక్ష్మయ్య, వైఎస్సార్ సీపీ నాయకులు కరంచంద్ గాంధీ, వెంకట్రావు, తోట మురళి, నాగాచారి, రామకృష్ణ, సంపతరావు, సుధీర్‌బాబు పాల్గొన్నారు.

రెడ్డిగూడెంలో..

రెడ్డిగూడెం: రెడ్డిగూడెం సెంటర్‌లో వంగవీటి రంగా విగ్రహానికి జెడ్పీటీసీ సభ్యుడు పాలంకి విజయభాస్కరరెడ్డి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు బొలగాని తిరుపతి రావు, మండల సచివాలయాల కన్వీనర్ ఉయ్యూరు భరత్ కుమార్‌రెడ్డి, వైస్ ఎంపీపీ చాట్ల రాబర్టు, ఎంపీటీసీ సభ్యుడు కుప్పిరెడ్డి వర ప్రసాద్‌రెడ్డి, రైతు సలహా మండలి అధ్యక్షుడు వెంకటేశ్వరరెడ్డి, , సొసైటీ అధ్యక్షుడు శ్రీనివాస రెడ్డి, యువజన నాయకులు బత్తుల నాగిరెడ్డి పాల్గొన్నారు.

ఆగిరిపల్లిలో..

ఆగిరిపల్లి: మండలంలోని వట్టిగుడుపాడులో వంగవీటి రంగా వర్ధంతిని వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో నిర్వహించారు. పార్టీ గ్రామ అధ్యక్షుడు అనంతనేని సూర్యప్రకాష్‌రావు రంగా చిత్రపటానికి నివాళులర్పించారు. పులిహోర ప్యాకెట్లు పంపిణీ చేశారు. కాపు సంఘం నాయకులు ముడిపూడి శ్రీరామమూర్తి, బండారు శివ, రాధా రంగా మిత్రమండలి సభ్యులు పాల్గొన్నారు.

విస్సన్నపేటలో..

విస్సన్నపేట: రంగా విగ్రహకమిటీ, రాధారంగా మిత్రమండలి ఆధ్వర్యంలో రంగా వర్ధంతి కార్యక్రమం స్థానిక సత్తుపల్లి రోడ్డులో రంగా విగ్రహం వద్ద మంగళవారం నిర్వహించారు.

నివాళులర్పించిన ఎమ్మెల్యే రక్షణనిధి

వంగవీటి మోహన్‌రంగా వర్ధంతి సందర్భంగా స్థానిక రంగా విగ్రహానికి ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎంపీపీ పిల్లి మెర్సీవనజాక్షి, జెడ్పీటీసీ సభ్యుడు భీమిరెడ్డి లోకేశ్వరరెడ్డి, సర్పంచ్ ఎస్.నాగమల్లేశ్వరి, కేడీసీసీబీ డైరెక్టర్ భూక్యా రాణి, వైస్‌ఎంపీపీ రెడ్డి శ్రీనివాసరావు, వైఎస్సార్ సీపీ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ అనుమోలు శివబాజీ, జిల్లా కమిటీ సభ్యుడు సిరసాని ప్రకాష్ పాల్గొన్నారు.

మైలవరంలో..

మైలవరం: మాజీ ఎమ్మెల్యే వంగవీటి మోహనరంగా సేవలు చిరస్మరణీయమని వైఎస్సార్ సీపీ మైలవరం మండల అధ్యక్షుడు గర్నేపూడి వెంకట్రావు తెలిపారు. మైలవరం వైఎస్సార్ సీపీ కార్యాలయంలో వంగవీటి మోహనరంగా వర్ధంతిని మంగళవారం నాయకులు నిర్వహించారు. అనంతరం స్థానిక మూడు విగ్రహాల సెంటర్‌లోని మదర్ థెరీసా విగ్రహం వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన రంగా విగ్రహం వద్ద ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు., వైఎస్సార్ సీపీ నాయకులు కఠారి ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో ఆయన కార్యాలయంలో వంగవీటి మోహనరంగా చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.